ఓటరు జాబితా సరిచేసుకోండి

నారాయణపేట రూరల్: ఓటర్‌లిస్ట్‌లో దొర్లిన తప్పిదాలను సవరించుకోవడానికి భారత ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంపురం సదాశివరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లోని ఓటర్లు తమ ఓటరు కార్డు ఏ వార్డులో ఉందో చూసుకోవాలని, మార్పులు, తప్పిదాలు ఉంటే ఈ నెల 21 వరకు సరిచేసుకోవాలన్నారు.



ధన్వాడలో సమావేశానికి హాజరైన రాజకీయ నాయకులు తదితరులు

మాగనూర్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణలు ఉంటే దరఖాస్తులు రెండురోజుల్లోగా అభ్యంతరాలు సరి చేసుకోవాలని ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలమంలో అఖిలపక్షం పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహించి ఓటరు జాబితాను ప్రదర్శించారు. 18ఏళ్ల పూర్తయిన వారి వివరాలను సేకరించి ఓటు హక్కుకోసం నమోదు చేయించాలని సూచించారు. మార్పు చేర్పు ఉంటే వివరాలు, రెండు ఓట్లు ఉన్నవారి వివరాలు బీఎల్‌ఓలకు అందజేయాలని ఈ కార్యక్రమాన్ని రెండురోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ జాబితాపై అఖిల పక్షం పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఎంపీడీఓ కొండన్న మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తునందున ఓటరు జాబితాను సరిచుసుకోవాలని మండలంలోని అన్ని గ్రామాల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. పలు వార్డులో ఉన్న ఓటరు జాబితాను పరిశీలించి సరిచూసుకుని ఏలాంటి ఫిర్యాదులు ఉన్న తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ పావని,



దామరగిద్దలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సాయిలక్ష్మి

అఖిల పక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: పంచాయతీ ఎన్నికలు సమీపిస్తునందున ఓటరు జాబితాను సరిచూసుకోవాలని ఎంపీడీఓ సాయిప్రకాష్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో అఖిల పక్షం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో ఎలాంటి అభ్యంతరాలున్న ఈనెల 21వరకు తెలియజేయాలన్నారు. పంచాతీ అధికారి వెంటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరహరి, బీజేపీ మండల అధ్యక్షుడు సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, సునిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దూరు: స్థానిక ఎంపీడీఓ చాంబర్‌లో ఓటర్ జాబితాపై వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఎంపీడీఓ మాట్లాడారు.. ఈ నెల 21 వరకు ఎమైన అభ్యంతరాలు ఉంటే ఓటరు వారిగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మండలాధ్యక్షుడు సమావేశానికి హాజరై ఓటరు లిస్టుపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ రామన్న, పార్టీల అధ్యక్షుడు నర్సింహ, గోపాల్, శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ సాయిలక్ష్మి ఆధ్వర్యంలో ఓటర్ జాబితాపై వివిధ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడారు..ఈనెల 21 వరకు అభ్యంతరాలను స్వీకరించి తది జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సప్ప, అఖిల పక్ష నాయకులు బాల్‌రెడ్డి, గోపాల్‌రావ్, ఖాజా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ కొండన్న



మాగనూర్‌లో మాట్లాడతున్న ఎంపీడీఓ రహ్మతుద్దీన్..



మద్దూర్‌లో..

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మక్తల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం పట్టణంలోని స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ సందర్భంగా కబడ్డీ, ఖోఖో క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను వెలికి తీయాలన్నారు. మండలంలోని గురుకుల, కేజీవీబీలో బాలబాలికలకు 14నుంచి 15 సంవత్సరాలలోపు వారికి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర ఆట పోటీలు నిర్వహించారు. భవిష్యత్‌లో తెలంగాణలో ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావని, వెంకటేష్, పీడీ రాజేశ్వరి, రూప, పరంజ్యోతి, నరేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, కట్టసురేష్, గణేష్‌కుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలం



కోస్గిలో బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్, సూపర్‌వైజర్లు



దామరగిద్దలో మాట్లాడుతున్న అధికారులు

కోస్గి: బాల్యం బలహీనం కాకుండా పౌష్టికాహారంతోనే మహిళా, శిశు ఆరోగ్యం పదిలమని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు మున్నూర్ వీధి 8వ నంబర్ సెంటర్‌లో పోషణ్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నాయని, ఈ పథకాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందితేనే వారి ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. అనంతరం పౌష్టికాహారంపై ఏర్పాటుచేసిన పలు రకాల పౌష్టికాహార నమూన స్టాల్స్‌ను పరిశీలించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరోజ, మాదవి, అంగన్‌వాడీ టీచర్లు ప్రసన్న, సులోచన, పుష్పలత, అనసూయ, చంద్రకళ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎంపీడీఓ సాయిలక్ష్మి, సూపర్‌వైజర్ రూప అన్నారు. గురువారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్‌మాసం కార్యకమంలో భాగంగా15మంది గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసానం చేయించారు. ఈ మేరకు.. వారు మాట్లాడారు.. గర్భిణులు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తు పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అంజప్ప, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు వసంతబాయి, లలిత, అంజిలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కుచట్టం పోస్టర్ విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న తహసీల్దార్

ఊట్కూరు: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 30న నిర్వహించే సమాచార హక్కుచట్టం పోస్టర్‌ను గురువారం తహసీల్దార్ రవి చేతుల మీదుగా విడుల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ.. నారాయణపేట పట్టణంలో సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని యువకులు, విద్యావేత్తలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కృష్ణ, ఆంజనేయులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాయితీ బస్‌పాస్ శిబిరం

దామరగిద్ద: మండలంలోని అన్నాసాగర్‌లో దివ్యాంగులకు ఆర్టీసీ అందించే రాయతీ బస్సుపాస్‌ల పంపిణీకి శుక్రవారం క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మెన్స్ రైట్స్ అసోషియోషన్ ఫౌండర్ మోహన్‌రాజ్ తెలిపారు. అన్నసాగర్ రైతువేదికలో నిర్వహించే క్యాంప్‌కు పేట ఆర్టీసీ అధికారులు పాస్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాయితీ బస్‌పాస్‌కు దరఖాస్తు చేసుకోవాల్సిన వారు ఆధార్‌కార్డు, పాస్‌ఫొటోలతో రైతు వేదికలో సంప్రదించాలన్నారు.

ఘనంగా మిలాద్–ఉన్–నబీ



కోస్గిలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

కోస్గి: మిలాద్–ఉన్–నబీ వేడుకలు గురువారం పట్టణంలో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మజీద్‌లలో మతపెద్దలతో ప్రవక్త జీవిత విశేషాలపై ధర్మ ప్రబోధనలు చేశారు. ప్రత్యేక నమాజ్‌ల అనంతరం ముస్లింలు పూలు, జెండాలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ప్రతిమను ఏర్పాటుచేసి ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగించారు. కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నర్వ: మిలాద్–ఉన్–బిన్ పండగను పురస్కరించుకుని మండల కేంద్రంలో మైనార్టీలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు.. ఆయా గ్రామాల నుంచి వచ్చిన మైనార్టీలు మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలనంతరం ర్యాలీని స్థానిక జామ మసీద్ నుంచి ప్రారంభించి ప్రధాన రహదారి వెంబడి కొనసాగించారు. ఈమేరకు.. మహ్మద్ ప్రవక్త సూక్తులను మత పెద్దలు వినిపించారు. కార్యక్రమంలో మైనార్టీలు షాహుస్సేన్, రఫీ, పాష, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు వైద్యపరీక్షలు



నారాయణపేట రూరల్: మండలంలోని ఉటకుంట తండాలో గురువారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. విజయకోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు హాజరై గిరిజనులకు వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించారు. డెంగీ, మలేరియా తదితర రోగాలకు సంబంధించిన రక్తపరీక్షలు చేసి, స్వల్పకాలిక జ్వరంతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలను తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ శిరీష, నవ్య దీప్తి, ఏఎన్ఎం సుజాత, దశరథ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నూతన పీఆర్‌సీని ప్రకటించాలి



నర్వలో సభ్యత్వ అభియాన్‌లో పాల్గొన్న నాయకులు

మద్దూరు: నూతన పీఆర్‌సీని ప్రకటించడంతోపాటు పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహా డిమాండ్‌చేశారు. గురువారం మద్దూరు, కొత్తపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో పాఠశాల ఉపాధ్యాయ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ.. పాఠశాలలో పారిశుధ్య కార్మికులకోసం నిధులు విడుదల అయినప్పటికీ స్కావెంజర్ల నియామకం చేపట్టకపోవడంతో పాఠశాలలో పారిశుధ్యం పడకేసిందన్నారు. వెంటనే పారిశుధ్య కార్మికుల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. 317జీఓ బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో తపస్ నాయకులు గురునాథ్‌రెడ్డి, కుర్మయ్య, వనజ, మల్లేష్, విజయ్, శేఖర్, రవీందర్‌నాయక్, నగేష్, భానుప్రకాష్, భీంసేన్ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలో సభ్యత్వ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 317జీఓ బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, తపస్ నాయకులు వెంకటేష్, గోవిందు, రాజు, వసంత్‌కుమార్, రాజీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

కోస్గి: నిబంధల పేరుతో తప్పించుకోకుండా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై నాయకులను విడుదల చేశారు. అరెస్టు చేసిన వారిలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, కౌన్సిలర్ జనార్ధన్‌రెడ్డి, నాయకులు వెంకట్‌నర్సింహులు, కోనెరు సాయప్ప, బెజ్జు నర్సింహా ఉన్నారు.

మద్దూరు: ప్రభుత్వం రైతులకు రుణమాఫీ రూ. 2లక్షలు అసంపూర్తిగా చేయడంపై గురువారం బీఆర్ఎస్ పిలుపు మేరకు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టింది. ఇందుకోసం బీఆర్ఎస్ కొత్తపల్లి, మద్దూరు మండల అధ్యక్షులను మధుసూదన్‌రెడ్డి, గోపాల్‌ను పోలీసులు గురువారం తెల్లవారుజామునా ముందస్తు అరెస్ట్ చేశారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం వారిని సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్ఐ రాంలాల్ తెలిపారు.

కార్మికులకు టీబీ పరీక్షలు



ధన్వాడ: మండలంలోని బీడీ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రి టీబీ ప్రోగాం ఆధ్వర్యంలో కార్మికులకు రక్త పరీక్షలు, బీపీ, షుగర్, టీబీ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 88మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారి సాయిరాం, డాక్టర్ మునీర్ అహ్మద్, నందిని, ప్రసాద్, శ్రీధర్, కతలప్ప, నరేష్, సత్యనారాయణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

గురుకుల పనివేళలు సవరించాలి



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ధన్వాడ: గురుకుల పనివేళలు సవరించాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇటీవల అన్ని గురుకులలో పనివేళలు నిర్ణయిస్తు జీఓ నంబర్ 16తో ఉత్తర్వులు ఇచ్చారని, ఈ పనివేళలతో విద్యార్థులపై ఒత్తిడి ఉన్నందున వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజా శ్రీనాథ్, నరేంద్రమూర్తి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు డైరెక్టర్‌కు సన్మానం

ధన్వాడ: పేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎంపికైన నీరటి రాంచంద్రయ్యను గురువారం మండల కేంద్రంలో మత్స్యపారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ మేరకు.. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు నర్సింహులునాయుడు మాట్లాడారు.. సీఎం రేవంత్ ముదిరాజ్‌ల సేవలను గుర్తించి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్‌లుగా ముదిరాజ్‌లను ఎంపికచేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ నాయకులు శివకుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడు బాల్‌నర్సింహులు, కార్యదర్శి నర్సింహులు, ఆనంద్, బాలస్వామి, అశోక్, శ్రీనివాసులు, మల్లేష్, నారాయణ, భాస్కర్, రాములు, రామాంజనేయులు, బాబా, కురుమూర్తి, వెంకట్రాములు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



ధన్వాడ: మండల కేంద్రంలోని కుస్తుర్బా గాంధీ పాఠశాలలో రెజ్లింగ్ అకాడమిక్ క్రీడాకారులకు గురువారం బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్‌రెడ్డి రూ. పదివేల విలువగల దుస్తులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ నేపథ్య క్రీడాకారులకు తనవంతు సహాయం ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ గంగమ్మ, నాయకులు కురుమూర్తి, చక్రి, జగదీష్ తదితరులు ఉన్నారు.

కాణిపాకం దర్శనానికి తరలిన భక్తులు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని పళ్ల వీధికి చెందిన పలువురు వ్యక్తులు గణపతి మాల ధరించి పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం ఇరుముడి కట్టుకొని కాణి పాక వినాయకుడి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ మేరకు.. పట్టణంలోని పల్లా వీధిలో నిమజ్జనమేరుగని గణనాథుడునికి పూజలు చేశారు. స్వామివారి సన్నిధిలో ఇరుమూడులు కట్టుకున్నారు. అర్చకుడు విద్యాధర్ దీక్షిత్ పూజ అనంతరం కాణిపాకం బయలు దేరివెళ్లారు.



పీఆర్టీయూటీఎస్ మండల కమిటీ ఎన్నిక



మరికల్: మండల కేంద్రంలో మండల వనరుల కేంద్రంలో గురువారం పీఆర్టీయూటీఎస్ మండల సమావేశాన్ని మహమ్మద్ జానీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎస్. నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ముస్తఫా, అసోసియేషన్ అధ్యక్షుడిగా మహమ్మద్ జాని, గౌరవాధ్యక్షుడిగా లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులుగౌడ్, మహిళ ఉపాధ్యక్షురాలిగా శ్రావణి, కార్యదర్శిగా భారతి ఎన్నికయ్యారు. ఈ మేరకు.. జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడారు.. ఉపాధ్యాయుల సంక్షేమంకోసం నిరంతరం సంఘం పనిచేస్తుందని, త్వరలోనే 317జీఓ ద్వారా ఉపాధ్యాయులకు న్యాయం జరిగేవిధంగా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, తిరుపతి, భాస్కర్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్‌రెడ్డి, మధు, నర్సింహాయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

21నుంచి మండల స్థాయి క్రీడాపోటీలు

ఊట్కూరు: డీఈఓ ఆదేశాల మేరకు ఈ నెల 21నుంచి మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ సాయినాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా పోటీలు బాలబాలికలకు 14నుంచి 15 సంవత్సరాలలోపు వారికి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర ఆట పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు. పోటీలలో అన్ని పాఠశాలల బాలబాలికలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్యాస్ సిలిండర్ల పంపిణీ



కృష్ణా: మండలంలోని ముడుమాల్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ మేరకు.. గ్రామ నాయకుడు భీమ శంకర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీల్లో భాగంగా గురువారం సిలిండర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మప్ప, నర్సింహ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ విడుదలపై హర్షం



మద్దూరు: తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలోని ఆస్పత్రిలో పనిచేస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్ కార్మికులు ఏడునెలల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయడంపై ఏఐటీయూసీ నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు.. మండలంలోని సీహెచ్‌సీ సెంటర్‌లో డాక్టర్లకు, తొటి కార్మికులకు స్వీట్లు పంచారు. ఈ మేరకు.. ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ.. వేతనాలు విడుదల చేయాలని ఈ నెల 5నుంచి వివిధ రూపాల్లో నిరసన చేయడంతో ప్రభుత్వం స్పందించిందని పేర్కొన్నారు. ప్రతినెల వీరికి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కొండన్న, నాయకులు సంతోష్, మధుసూదన్, రవికుమార్, చాంద్ పాషా, దేవమ్మ, లలిత, రేణుక, రవి తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బులతో రోడ్డుపనులు



మాగనూర్: మండల పరిధిలోని అడవిసత్యారం పంచాయతీలోని అమ్లేట్, పెగడబండ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక మట్టిరోడ్డుకు మరమ్మతు పనులు గురువారం ప్రారంభించారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ నాయకులు శివరాంరెడ్డి, నర్సింహారెడ్డి సొంత డబ్బులతో మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు గుంతలను పూడ్చడంతోపాటు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్లపొదలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయించాలని కోరుతున్నారు. శివరాంరెడ్డి, నర్సింహారెడ్డి, పాపిరెడ్డి, గోపారెడ్డి, గొల్ల వెంకటయ్య, కృష్ణయ్య, రాము, గోవింద్‌రెడ్డి, నరేష్, చిన్న శంకరప్ప, సురేష్, కావలి వెంకటయ్య, కుర్వ మల్లేష్, పరుశురాం, తిరుపతమ్మ పాల్గొన్నారు.

తూము మరమ్మతు..



ధన్వాడ: ఎలిగండ్ల పెద్దచెరువు తూములో గత నెల నుంచి నీరువృథాగా పోతుందని ఎలిగండ్ల, యంనోనిపల్లి గ్రామాల రైతులు సొంత నిధులతో జేసీబీని ఏర్పాటుచేసి మట్టిపోసి పూడ్చారు. సచిన్, నర్సింహులు, హన్మంతు, ఆనంద్, నర్సిరెడ్డి, తిమ్మయ్య, రాములు, బోయరాములు తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి అభినందనలు

మక్తల్: ఇండియా ఫెడరేషన్ ఆఫ్ రోడ్డు స్పీడ్ సైక్లింగ్ అసోషియేషన్ క్రీడాపోటీలలో బాలికల విభాగంలో నిజామాబాద్‌లో జరిగిన పోటీలో పట్టణంలోని లిటిల్ ఎంజిల్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థిని అనిత జాతీయస్థాయి క్రీడా పోటీల్లో మూడోస్థానం దక్కింది. ఈ మేరకు.. గురువారం పార్టీ కార్యాలయంలోని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విద్యార్థినిని శాలువాతో సన్మానం చేశారు. అనంతరం విశ్రాంత పీఈటీ గోపాలంను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావనీ, పీఈటీ దామోదర్, పాఠశాల చైర్మన్ జగదీష్, ప్రిన్సిపాల్ మైబోలి అభినందించారు.